# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు — తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

Cerculated by Hyderbad, Nalgonda, Nizambad, Warngall, Khammam, Rangareddy, Kamareddy, Medak, Adilabad,Manchiryal, KarimNagar

పబ్లిషర్: హైదరాబాద్ సంపుటి : 1 సంచిక : 24 బుధవారం 04- 9-2024 పేజీలు : 4 వెల రూ.- 3






# ఆక్రమణల వల్లే వరదల విపత్తు

## ఖమ్మంలో మీడియాతో సిఎం రేవంత్

చరిత్రలో కనీవినీ ఎరుగని ఉపద్రవం

సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌ల ప్రయారం కూల్చివేతలు

కేంద్ర సాయం కోసం ప్రధానిని కలుస్తాం

- ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

పువ్వాడ ఆక్రమణలపై హరీష్ స్పందించాలి

మిగతా 2లో

ఖమ్మం,సెప్టెంబర్3 **మనవెలుగు**
చరిత్రలో ఎన్నడూ కనివిని ఎరుగన్నంత ఉపద్రవం సంభవించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికి చెరువులు, కుంటల ఆక్రమణలు కూడా కారణమని అన్నారు.
ఖమ్మంలోనే బస చేసిన సిఎం ఉదయం మీడియాతో ఆయన చిట్ చాట్ చేశారు. ఆపదలో ఉన్న తెలంగాణ ప్రజలను ఆదుకుంటామని.. ప్రజలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. తాను ఫామ్ హౌస్ లో పడుకున్నోడిలా కాదని పరోక్షంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. తాను చెప్పిందే చేస్తానని.. చేసేదే చెబుతానని వెల్లడించారు. తక్షణ సాయంగా బాధితుల ఇంటికి బియ్యం, ఇతర నిత్యావసరాలతో పాటు పదివేల రూపాయలు పంపిస్తున్నానని తెలిపారు.
తెలంగాణకు వరదల కారణంగా రూ.5438 కోట్ల నష్టం జరిగిందని అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. పూర్తి స్థాయి నివేదిక వచ్చిన తర్వాత ప్రభుత్వం తప్పనిసరిగా ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆదుకుంటుందని రేవంత్ అన్నారు.



## వరద బాధితులకు అండగా సినీ ప్రముఖులు

- కోటి విరాళం ప్రకటించిన జూనియర్ ఎన్టీఆర్
- 5లక్షలు ప్రకటించిన నటుడు విష్వక్ సేన్
- 50లక్షల సాయం ప్రకటించిన నిర్మాత రాధాకృష్ణ

2లో



## డిండిలో చిక్కుకున్న చెంచులను కాపాడిని సిబ్బంది

రెస్క్యూ ఆపరేషన్‌లో చురుకుగా పనిచేసిన పోలీసులు

పోలీసుల పనితీరును అభినందించిన డిజిపి జితేందర్

వివరాలు 2లో

# ఖమ్మంలో బిఆర్ఎస్ నాయకుల పర్యటన

మాజీమంత్రి పువ్వాడ వాహనంపై రాళ్లదాడి

ఒకిరికి గాయాలు..ఘటనపై మండిపడ్డ కెటిఆర్



ఖమ్మం,సెప్టెంబర్3 **మనవెలుగు** : తెలంగాణలో నాలుగు రోజులుగా భారీ వర్షాలు పడుతున్నాయి. ఏకధాటిగా కురుస్తున్న వానలతో ఖమ్మం జిల్లాలోని మున్నేరు వాగు ఉధృతంగా ప్రవహించింది. దీంతో పలు కాలనీలు జలమయం అయ్యాయి. కాలనీల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. బాధితులను ప్రభుత్వం అండగా నిలిచి సహాయ కార్యక్రమాలు చేపట్టింది. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు ఖమ్మం జిల్లాలోని ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. అయితే ఈ పర్యటనలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వాహనంపై కొంతమంది వ్యక్తులు రాళ్ల దాడి చేశారు. ఈ దాడిలో బీఆర్ఎస్ నేతలకు గాయాలు అయ్యాయి. ఒకరికి కాలు విరగడంతో ఆస్పత్రికి తరలించారు. దాడి జరిగిన మంచి కంటి నగర్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే ఖమ్మంలో బీఆర్ఎస్ నేతలపై దాడిని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రంగా ఖండించారు.

- మిగతా 2లో పేజీలో



## పెన్‌గంగ ప్రాంతంలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

బ్యాక్ వాటర్‌తో నష్టం వస్తోందన్న ఎమ్మెల్యే పాయల

వివరాలు 2లో

# ప్రభుత్వ వైఫల్యం వల్లే వరదల్లో భారీ నష్టం

- ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం
- పాలనపై పట్టులేక విపక్షాలపై సిఎం విమర్శలు
- మృతుల కుటుంబాలకు 25లక్షల పరిహారం ఇవ్వాలి
- ఖమ్మంలో పర్యటించిన ఎమ్మెల్యే హరీష్ రావు

మిగతా 2లో



ఖమ్మం,సెప్టెంబర్3 **మనవెలుగు**
ఖమ్మం నగరంలో పర్యటించిన మాజీ మంత్రి హరీష్ రావు.. రాష్ట్ర ప్రభుత్వం తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వ వైఫల్యం వల్లే వరదల కారణంగా భారీ నష్టం సంభవించిందన్నారు. ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులో మీడియాతో మాట్లాడిన ఆయన.. మూడు నాలుగు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా జనజీవనం

# వరదసహాయక చర్యల్లో పోలీసుల పనితీరు భేష్

ప్రాణాలకు తెగించి పలువురిని కాపాడిన పోలీసులు

సీతారాం తండాలో చిక్కుకున్న 40మంది తరలింపు

సిరోల్ ఎస్ఐ నగేశ్‌ను సన్మానించిన సిఎం రేవంత్

మహబూబాబాద్,సెప్టెంబర్3 **మనవెలుగు**: మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలతో వరదలు పొటెత్తాయి. దీంతో అధికారులు, పోలీసులు పగలు రాత్రి అని తేడా లేకుండా సహాయక చర్యల్లో పాల్గొం టున్నారు. ప్రజలకు అవసరమైన సహాయం చేస్తూ.. వారిని సురక్షిత ప్రాం తాలకు తరలి స్తున్నారు.. ఈ క్రమంలో మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతారాం తండాలో వరదల్లో చిక్కుకున్న



40 కుటుంబాలను పోలీసులు కాపాడారు..వారినిసకాలంలో రక్షించి సురక్షిత

- మిగతా 2లో పేజీలో

## వరదసహాయక చర్యల్లో పోలీసుల పనితీరు భేష్

(మొదటి పేజి (తరువాయి)



అంతేకాకుండా.. చాలా మందికి ఆహారం సమకూ ర్చారు.. దీంతో మహబూబాబాద్ జిల్లాలోని పోలీస్ అధికారులను రాష్ట్ర ముఖ్య మం త్రి ఎ రేవంత్ రెడ్డి సన్మానించి ప్రశం సించారు. మహబూబాబాద్ లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి.. అధికారులను అభినం దించారు. సీతారాం తండాలో వరదల్లో చిక్కుకున్న వారిని ప్రజలను ఒడ్డుకు చేర్చడంలో కీలక భూమిక నిర్వహించిన మహబూబాబాద్ జిల్లాలోని సిరోల్ ఎస్.ఐ సిహెచ్ నగేష్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించారు. సహాయక చర్యల్లో ప్రధాన పాత్ర వహించిన పోలీసులను రేవంత్ రెడ్డి ప్రశంసిం చారు.అనంతరం, వరద నీటితో కేసముద్రం ఇంటికన్నె వద్ద రైల్వే ట్రాక్ కొట్టుకుపోవడంతో కేసముద్రం, మహబూబాబాద్ టౌన్ రైల్వేస్టేషన్ లొ రైలు నిలిచిపోయి ప్యాసెంజర్లు ఇబ్బంది పడకుండా తినడానికి ఆహారంతో పాటు వాటర్ బాటిల్స్, బిస్కెట్ పాకెట్స్ సమకూర్చిన సీఐలను ముఖ్యమంత్రి సన్మానించారు. రైల్వే స్టేషన్ లో ఉన్న 5300 మంది ప్రయాణికులను కాజిపేటకు తరలించిన రూరల్ సీఐ సరవయ్య, టౌన్ సీఐ దేవేందర్ లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్మానించారు. ఃారీ వర్షాల్లో ఇబ్బందులు పడ్డ బాధితులను ఆదుకునేలా చర్యలు చేపట్టిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ను, రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి సన్మానం అందుకున్న ఎస్ఐ నగేష్ సిఐలు సర్వయ్య, దేవేందర్ లను డిజిపి డాక్టర్ జితేందర్, శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్ ప్రశంసించారు. విధి నిర్వహణలో పలువురికి ఆదర్శంగా నిలిచారని వారిని కొనియాడారు.

## ఖమ్మంలో బిఆర్ఎస్ నాయకుల పర్యటన

(మొదటి పేజి (తరువాయి)

ఈరోజు కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ మాజీ మంత్రులు హరీష్‌రావు, పువ్వాడ అజయ్ కుమార్, సబితా ఇంద్రారెడ్డి వాహనాలపై దాడి చేయటం కాంగ్రెస్ అసహనానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రజలకు సాయం చేయటం చేతగాక.. సాయం చేస్తున్న నేతలను చూసి ఓర్వలేకే ఈ దాడికి తెగబడ్డారని విమర్శలు చేశారు. ప్రభుత్వం ప్రజలను నిర్లక్ష్యం చేస్తే వారికి తాము అండగా ఉండటమే తప్పా? అని ప్రశ్నించారు. ప్రజలకు సేవ చేయటం చేతకాదు...సేవ చేసే వాళ్లపై మాత్రం దాడి చేయటం? సిగ్గు చేటు అని అన్నారు. ఈ దాడికి ముఖ్యమంత్రితో సహా కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఎన్ని చేసినా సరే...ప్రజల వద్దకు బీఆర్ఎస్ శ్రేణులను వెళ్లకుండా ఆపలేరని హెచ్చరించారు. కాంగ్రెస్ చేతగాని, దద్దమ్మ పాలనను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వానికి సరైన సమయంలో బుద్ధి చెప్పటం ఖాయమని కేటీఆర్ వార్నిగ్ ఇచ్చారు.

## డిండిలో చిక్కుకున్న చెంచులను కాపాడిని సిబ్బంది

హైదరాబాద్,సెప్టెంబర్3: తెలుగు రాష్ట్రాలను వర్షాలు, వరదలు వణికిస్తున్నాయి. అనేక ప్రాంత ప్రజలు వరదల్లో చిక్కుకుని తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. నదీ తీర ప్రాంతలోని ప్రజలు అవస్థలు వర్ణనాతీతం. బాధితుల సహాయార్ధం పోలీసులు సైతం రంగంలోకి దిగారు. తాజాగా డిండీ నది నీటిలో చిక్కుకున్న 10 మంది చెంచు గిరిజనులను నల్గొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల పోలీసులు రక్షించారు. నల్గొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల పోలీసులు, ఫైర్ డిపార్ట్‌మెంట్‌తో కలిసి చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొన్న పోలీసులను రాష్ట్ర డిజిపి జితేందర్ అభినందించారు. డిండీ మండలంలోని గోనెబోయినపల్లి గ్రామానికి చెందిన 10 మంది చెంచు గిరిజనులను, డిండీ నది పెరుగుతున్న వరద నీటిలో చిక్కుకుపోయిన వారిని విజయవంతంగా రక్షించారు. డిండీ మండలంలోని గోనమోని పల్లి గ్రామానికి చెందిన గిరిజనులు భారీ వర్షాల కారణంగా నీటి మట్టం పెరగడంతో డిండీ కత్వ వద్ద చిక్కుకుపోయారు. ఈ విషయం తెలిసిన అధికారులు రంగంలోకి దిగి చర్యలు చేపట్టారు. మత్స్యకారులు, పడవల సాయంతో.. వరదలో చిక్కుకున్న బాధితులను సురక్షితం ప్రాంతానికి తీసుకుని వచ్చారు.

## పెన్‌గంగ ప్రాంతంలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

ఆదిలాబాద్,సెప్టెంబర్3జిల్లాలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటించారు. జిల్లా సరిహద్దులో ప్రవహిస్తున్న పెన్ గంగ నది ఉధృతిని పరిశీలిం చారు. బ్యాక్ వాటర్‌తో వందలాది ఎకరాల పంట చేలు నీట మునిగాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ మంత్రికి వివరించారు. రైతులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్ రాజర్షి షాను మంత్రి ఆదేశించారు. అంతకుముందు పట్టణంలో మూత పడ్డ సిమెంటు పరిశ్రమను సందర్శించారు. కేంద్ర సహకారంతో పరిశ్రమను తెరిపించి స్థానికులకు ఉపాధి కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. మంత్రి వెంట ఎమ్మెల్యే తో పాటు కలెక్టర్, ఎస్పీ గౌష్ ఆలం, కాంగ్రెస్, భాజపా శ్రేణులు ఉన్నాయి. ఇదిలావుంటే బోథ్ ఎమ్మెల్యే అనిలాజాదవ్ మంగళవారం మండ లంలో పర్యటించారు. అర్లి-టి గ్రామ శివారులో నీటమునిగిన పంటచేలను పరిశీలించారు. ఇందుకోసం వాగుదాటి పంటచేలకు వెళ్లి రైతులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీట మునిగిన పంటలకు ఎకరాకు రూ.40వేల నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో రైతుల వారీగా పంటలను పరిశీలించి జాబితాను రూపొందించాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో తిరిగారు. ప్రజలను పలకరిస్తూ సమస్యలపై ఆరాతీశారు. దనోరలో మృతిచెందిన మేకల నారాయణ కుటుంబీకులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మండల కన్వీనర్ నాగయ్యయాదవ్, మాజీ జడ్పీటీసీ సుధాకర్, నాయకులు లస్మన్న, సంజీవరెడ్డి, గోవర్ధన్ యాదవ్, రాకేష్, ఉల్లాస్, నరేందర్, కల్చాప్, గంగయ్య, కపిల్, అఫ్రోజ్, నితిన్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# ఆక్రమణల వల్లే వరదల విపత్తు

(మొదటి పేజి (తరువాయి)

ప్రతి ఒక్క రైతును ఆదుకుంటుందని.. ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. అమెరికా పోయి కూర్చున్నోడు తలకాయ లేకుండా మాట్లాడుతుండని విమర్శించారు. ఇప్పటికే ప్రధాన మంత్రికి లేఖ ద్వారా జరిగిన నష్టాన్ని వివరించానని రేవంత్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆదుకోవాలని ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి న్యాయం చేయాలని ప్రధాని మోదీని వెళ్లి కలుస్తానన్నారు. అనుక్షణం ఈ రాష్ట్ర ప్రజలను కాపాడుకునేందుకు కష్టపడుతున్నా మన్నారు. ఈ మేరకు అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. గ్రామాలకు ప్రత్యేక బృందాలను పంపుతున్నామని రేవంత్ తెలిపారు. శానిటేషన్ దగ్గర నుంచి ప్రతి ఒక్క కుటుంబం తిరిగి కోలుకునే వరకూ అండగా నిలబడతామని వెల్లడించారు. పక్క రాష్ట్రంతో పోల్చి చూస్తే మనం చాలా మెరుగ్గా పని చేస్తామని రేవంత్ తెలిపారు. విపత్తు నుంచి ప్రజలు కాపాడుకునేందుకు అవసరమైన అన్ని రకాల వ్యవస్థలను అప్రమత్తం చేసి ఉంచామన్నారు. పనికి మాలినోడు.. తలకాయ లేనోడు అమెరికాలో కూర్చొని ఏదో మాట్లాడుతున్నాడని విమర్శించారు. 80,000 పుస్తకాలు చదివినోడు ఫామ్ హౌస్‌లో పడుకున్నాడని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంత విపత్తు జరిగితే ప్రతిపక్షంలో ఉన్నోడు నోరు మెదపలేకపోతున్నాడని విమర్శించారు. కష్టాల్లో ఉన్న ప్రజలను కనీసం కన్నెత్తి కూడా చూడలేదన్నారు. ప్రజలు అధైర్పడాల్సిన పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ ప్రభుత్వం మీకు అండగా నిలబడుతుందని రేవంత్ భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వ్యవస్థలను చక్కదిద్దేందుకు ప్రణాళికా బద్ధమైన కృషి జరుగుతుందన్నారు. హైడ్రా ఆగదని.. ముందుకెళుతుందన్నారు. హైదరా బాద్ పట్టణాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు తీసుకోవలసిన అన్ని రకాల చర్యలు తీసుకుంటా మన్నారు. నిపుణులు.. అనుభవజ్ఞులు.. తప్పనిసరిగా హైదరాబాద్‌ను మార్చి చూపిస్తామని రేవంత్ తెలిపారు. విమర్శలు చేస్తున్న హరీష్ రావు తమ పార్ట ఈనాయకుడు పువ్వాడ ఆక్రమించిన చెరవుల కబ్జాలపై మాట్లాడాలన్నారు. సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్ ప్రకారం ఆక్రమణలు గుర్తించి కూల్చేస్తామని ఈ సందర్భంగా సిఎం హెచ్చరించారు. ఆక్రమణల వల్లే ఖమ్మంలో భారీగా వరదలు వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ ఎత్తు పెంపుపై ఇంజినీర్లతో చర్చిస్తామని చెప్పారు. సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్స్ ద్వారా గుర్తించి ఆక్రమణలు తొలగిస్తామని వెల్లడించారు. 75 ఏళ్లలో ఎన్నడూ



లేని విధంగా 42 సెం.మీ వర్షం పడిందన్నారు. ప్రభుత్వ ముందుచూపు వల్లే ప్రాణ నష్టం తగ్గిందని వివరించారు.వరదలపై మాజీ మంత్రి హరీశ్ రావు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని రేవంత్ మండి పడ్డారు. భారాస నేత పువ్వాడ ఆక్రమణలపై హరీశ్ స్పందించాలని వ్యాఖ్యానించారు. ఆక్రమించిన స్థలంలో పువ్వాడ ఆస్పత్రి కట్టారని.. వాటిని తొలగించాలని ఆయనకు హరీశ్ చెప్పాలని సూచించారు. వరద సాయం కోసం కేంద్రానికి లేఖ రాసినట్లు సీఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల సాయం ప్రకటించినట్లు చెప్పారు. ఇదిలా ఉంటే.. వరద బాధితులకు తక్షణ సాయం కింద రూ. 10వేలు ఇవ్వాల్సిందిగా అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండో రోజు పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చిట్ చాట్‌లో భాగంగా ఈ ప్రకటన చేశారు.

# వరద బాధితులకు అండగా సినీ ప్రముఖులు

హైదరాబాద్,సెప్టెంబర్3

తెలుగు రాష్ట్రాల్లో కురిసిన వర్షాలకు ఎంతో మంది సామాన్య ప్రజలు నిరాశ్రయులయ్యారు. ప్రభుత్వం తమ తమవంతుగా సాయం చేస్తున్నప్పటికీ.. సాధ్యం కాని పరిస్థితి. ఈ క్రమంలో సినీ, రాజకీయ.. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు విరాళాలు ప్రకటిస్తూ 'మేము సైతం' అంటూ ముందుకొస్తున్నారు. ఇప్పటికే వైజయంతి మూవీస్ అధినేత అశ్వనీదత్ 25 లక్షల రూపాయిలకు ఏపీకి విరాళంగా ప్రకటించారు. ఆ తర్వాత టాలీవుడ్ యంగ్ హీరో జూనియర్ ఎన్టీఆర్.. తెలుగు రాష్ట్రాలకు కోటి రూపాయిలు విరాళం ఇచ్చారు. ఈ విషయాన్ని ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. 'రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జరుగుతున్న వరద భీభత్సం నన్ను ఎంతగానో కలచివేసింది. అతి త్వరగా ఈ విపత్తు నుంచి తెలుగు ప్రజలు కోలుకోవాలని నేను ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను. వరద విపత్తు నుంచి ఉపశమనం కోసం రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు తీసుకొనే చర్యలకు సహాయపడాలని నా వంతుగా.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల ముఖ్యమంత్రి సహాయ నిధికి చెరొక 50 లక్షల రూపాయిలు విరాళంగా ఇస్తున్నాను' అని ట్విట్టర్‌లో ఎన్టీఆర్ ప్రకటించారు. మరోవైపు.. వరద భాదితుల సహాయార్ధం ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్‌కు విశ్వక్ సేన్ రూ. 5 లక్షల విరాళంగా ప్రకటించారు. ప్రజలకు ఎప్పుడు ఏ ఆపద వచ్చినా, విపత్తు ముంచెత్తినా... తమ వంతు సాయం చేయడానికి తెలుగు చలన చిత్ర పరిశ్రమ ప్రముఖులు ఎల్లప్పుడూ ఓ అడుగు ముందు ఉంటారు. మాటల మాంత్రికుడు, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్... ఆయనతో వరుసగా సినిమాలు నిర్మిస్తున్న హారిక అండ్ హాసిని క్రియేషన్స్ అధినేత సూర్యదేవర రాధాకృష్ణ (చిన బాబు), సూర్యదేవర నాగవంశీ 50 లక్షల రూపాయల విరాళం ప్రకటించారు. ఏపీ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 25 లక్షలు, తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 25 లక్షలు ఇస్తున్నట్టు ఓ ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ వైఫల్యం వల్లే వరదల్లో భారీ నష్టం

(మొదటి పేజి (తరువాయి)

స్తంభించిపోయిందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం, వైఫల్యం కారణంగానే భారీ నష్టం వాటిల్లిందని విమర్శించారు. వరద బాధితులకు సహాయం చేసేందుకే తాము ఇక్కడికి వచ్చామన్నారు. తొమ్మిది మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు మంత్రులు ఉండి కూడా జిల్లా ప్రజలను కాపాడలేకపోయారని హరీష్ రావు విమర్శించారు. పాలనపై పట్టుకోల్పోయిన సీఎం.. ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ నష్టం జరిగిందన్నారు. కట్టు బట్టలు తప్ప తమవద్ద ఏమీ లెవని వరద బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీష్ రావు తెలిపారు. వరదల కారణంగా మరణించిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోల్పోయిన వస్తువులకు రూ. 2 లక్షల ఆర్థిక పరిహారం ఇవ్వాలన్నారు. ఎంతో మంది విద్యార్థుల సర్టిఫికెట్లు వరదలో కొట్టుకుపోయాయని.. వారి సర్టిఫికె ట్లను వారికి ఇప్పించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. వరద బాధితులకు కనీసం మంచినీళ్లు, అన్నం కూడా అందించలేకపోయారని ప్రభుత్వం తీరుపై హరీష్ రావు ధ్వజమెత్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ లోపం కారణంగా ఈ ఘోరం జరిగిందని హరీష్ రావు

విమర్శించారు. వరదల కారణంగా 28 మంది చనిపోతే.. ప్రభుత్వం మాత్రం 16 మందిని మాత్రమే చూపిస్తోందని ఆరోపించారు. భక్త రామదాసు,



పాలమూరు ప్రాజెక్టులు మునిగిపోయాయని.. దీనంతటికీ కారణంగా రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే అని తూర్పారబట్టారు. ప్రభుత్వ నిర్లక్ష్యం ధోరణి కారణంగా వేల ఎకరాల్లో పంట నీట మునిగిందన్నారు. పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి గతంలో పంట నష్టానికి రూ. 30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారని.. ఇప్పుడు పంట నష్టానికి ఎకరాకు రూ. 30 వేలు ఇవ్వాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. అలాగే పొలాలు బాగు చేసుకోవడానికి రూ. 50 వేలు ఇవ్వాలన్నారు. అధికారంలో ఉండి.. ప్రతిపక్షం సహాయం చేయాలని అడుగున్నారని ప్రభుత్వం పెద్దల తీరుపై హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి చేతకానితనాన్ని, వారికి అంటిన బురదను ప్రతిపక్షంపై చల్లే కుట్ర చేస్తోన్నారని ఆరోపించారు. వరదలపై రాజకీయం చేస్తు?న్న ముఖ్యమంత్రిని తొలిసారి చూస్తున్నామన్నారు. ప్రభుత్వం తరఫున ఖమ్మం వచ్చిన ఆరుగురు ప్రముఖులు ఉపన్యాసాలు చెప్పారు తప్ప.. ప్రణాళిక గురించి మాట్లాడారా? అని హరీష్ రావు ప్రశ్నించారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఫెయిల్ అయ్యారని.. అందుకే ముఖ్యమంత్రి వచ్చారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఓ అమ్మాయ మీద దాడి చేసేందుకు కాంగ్రెస్ యత్నిస్తోందని విమర్శించారు. ఆ అమ్మాయిని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేగా ప్రజల కష్టాల తెలుసుకోవడాని వస్తే తమపైనా దాడి చేశారని కాంగ్రెస్ శ్రేణులపై హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులు చేయడమే కాంగ్రెస్ ప్రజా పాలనా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడమే తమ బాధ్యత అని ఉద్ఘాటించారు. వరద బాధితులకు ఇంటికి రూ. 2 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ పాలన బాగుందని ప్రజలే అంటున్నారని పేర్కొన్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. కాగా, ఖమ్మం వరదల్లో చిక్కుకున్న బాధితులను కాపాడిన వారిని అభినందిస్తున్నట్లు హరీష్ రావు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున రాష్ట్ర వ్యాప్తంగా వరద బాధితులకు సహాయం అందిస్తామన్నారు. బుధవారం నాడు సిద్ధిపేట నుంచి 4 లారీలలో ఆహార పదార్థాలతో తమ నాయకులు బయలు దేరుతారని.. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుంచి బీఆర్ఎస్ నాయకులు సాయం అందించబోతున్నారని హరీష్ రావు తెలిపారు. కాంగ్రెస్ నేతల తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటికైనా తేరుకుని.. బాధితులను కాపాడాలని ప్రభుత్వానికి హరీష్ రావు సూచించారు.

# బ్రిటన్ నిర్ణయం సిగ్గుచేటు - ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు

జెరూసలెం: ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం ఆలస్యమవుతుండటం, ఇటీవల ఆరుగురు బందీల మృతిపై అమెరికాతోపాటు అనేక దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

ఈ క్రమంలో ఇజ్రాయెల్‌కు కొన్ని రకాల ఆయుధాల సరఫరాను నిలివేస్తున్నట్లు బ్రిటన్ కూడా పేర్కొంది. దీనిపై తీవ్రంగా స్పందించిన ప్రధాని బెంజమిన్ నెతన్యాహు . బ్రిటన్ నిర్ణయం 'సిగ్గుచేటు' అన్నారు.''బ్రిటన్ తీసుకున్న ఈ నిర్ణయం హమాస్‌ను ఓడించాలనే తమ సంకల్పాన్ని ఏమాత్రం మార్చదు. 14 మంది బ్రిటిష్ పౌరులతోపాటు 1200 ఇజ్రాయెల్ వాసులను హమాస్ పొట్టనపెట్టుకున్న చరిత్ర హమాస్‌ది. ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలవకుండా.. బ్రిటన్ తీసుకున్న ఈ తప్పుడు నిర్ణయం హమాస్ చర్యలను మరింత ప్రోత్సహిస్తుంది' అని బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు .

ఇజ్రాయెల్‌కు ఆయుధాల సరఫరా విషయంలో కీలక నిర్ణయం తీసుకున్న బ్రిటన్.. కొన్ని రకాల ఆయుధాల సరఫరాను టెల్ అవీవ్‌కు నిలిపివేస్తున్నట్లు సోమవారం ప్రకటిం చింది. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించేందుకు ఆ ఆయుధాలను ఇజ్రాయెల్ వినియోగించే అవకాశం ఉందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్రిటన్ విదేశాంగ మంత్రి డేవిడ్ ల్యామీ పేర్కొన్నారు. మరోవైపు, నెతన్యాహు చర్యలను అమెరికా కూడా తప్పుపడుతోంది

. చర్చలు ఫలప్రదం కావడానికి తగిన ప్రయత్నాలను నెతన్యాహు చేయడం లేదన్న కోణంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
బుధవారం 04 సెప్టెంబర్2024

# గోదావరి నది పరివాహక గ్రామాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ







జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 03 :
వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదావరి పరీవాహక గ్రామాలైన చేగ్యం, పశిగామా, ముక్కారావుపేట్ , కోటిలింగాల వద్ద గల పుష్కర ఘాట్ గోదావరి వరద ప్రభావాన్ని మంగళ వారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పరిశీలించారు. గోదావరి నది పరివాహక ప్రాంత మండలాలైన ఇబ్రహీంపట్నం, మల్లా పూర్, రాయికల్ ,బీర్పూర్ ధర్మపురి, వెల్గటూర్ నది పరివా హక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నదీ పరివాహక ప్రాంతంలోకి పశువులు ,గొర్రెలు మెపడానికి, చేపలు పట్టడానికి వెళ్లకూడదని అన్నారు.రాన్నున మూడు రోజులో కూడా వర్షాలు ఉన్న దృష్ట్యా అవసరమైతే తప్ప బయటకి రాకూడదని సూచించారు.వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదు అని సూచించారు.ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 నెంబర్ కి కాల్ చేసి పోలీసుల సహాయం పొందవలసిందిగ సూచించారు. ఎస్పి, డిఎస్పి రఘు చంధర్, ధర్మపురి సిఐ రామ్ నరసింహారె డ్డి, ఎస్ఐ ఉమా సాగర్ ఉన్నారు.

## వైరల్ జ్వరాలపై డాక్టర్ హర్షిత సూచనలు



జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 03 :-కోరుట్లలో విపరీతంగా వ్యాప్తి చెందుతున్న వైరల్ జ్వరాల నేపథ్యంలో, లిటిల్ స్టార్ పిల్లల హాస్పిటల్ డాక్టర్ ఏ.హర్షిత ప్రజలకు కొన్ని ముఖ్య మైన సూచనలను అందించారు. ఈ సూచనల్లో, డాక్టర్ హర్షిత ముఖ్యమైన అంశాలను వివరి ంచారు. పిల్లల ఆరోగ్యం కాపాడేందుకు, తక్షణ వైద్య సహాయం అందించడం చాలా అవసరం. జ్వరానికి గురైన పిల్లలను వెంటనే సమర్థవంతమైన వైద్య సేవలు అందిం చండి.రోజూ సురక్షితమైన గోరువెచ్చని మంచినీరు మాత్రమే త్రాగడం అవసరం. ఇది జ్వరాలను నియంత్రించ డంలో కీలక పాత్ర పోషిస్తుంది. అనవసర వైరస్‌లను అరికట్టడానికి, పిల్లల చేతులను సబ్బుతో తరచుగా కడగడం అలవాటు చేయండి.ఇంట్లో దోమల నుండి రక్షణ కోసం మాస్కిటో నెట్ వాడండి. ఇది దోమల ద్వారా వచ్చే వైరస్‌లను నిరోధించడంలో సహాయపడుతుంది. బయటవి అపరిశుభ్రమైన ఆహార పదార్థాలను తినవద్దు.ఈ సూచనలను పాటించడం ద్వారా వైరల్ జ్వరాలను నియంత్రించడంలో మరియు పిల్లల ఆరోగ్యం కాపాడటంలో సహాయపడవచ్చని డాక్టర్ ఏ.హర్షిత అన్నారు. మరిన్ని వివరాలకు మరియు వైద్య సలహాలకు, కోరుట్లలో లిటిల్ స్టార్ పిల్లల హాస్పిటల్ ని సంప్రదించాలని కోరారు.

## గణేష్ విగ్రహా ప్రతిమల ఏర్పాటుకు ఆన్ లైన్ ద్వారా సమాచారం అందించాలి

### - పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగెనవర్



నిజామాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 03 : సంస్కృతి సంప్రదా యాలకు నిలయమైన పండు గలను ప్రశాంతంగా నిర్వ హిం చుకునే కలిసి కట్టుతనమని నిజా మాబాద్ పోలీస్ కమీష నరేటు ప్రజల సొంతమని, రాను న్న వినాయక చవితి ఉత్సవా లను నిర్విఘ్నంగా జరుపుకోవడంలో ఉత్సవ కమిటీలు, యువజన సంఘాలు పోలీసులకు సహకరిం చాలని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవర్ అన్నారు. ఈ నెల 7న వినాయక చవితి పండుగను పురస్కరించుకుని అన్ని గణేష్ మండపములకు సెక్యూరిటి ఇవ్వడానికి మరియు పాయింట్ బుక్ ఏర్పాటుకోసం సమాచారం ఇవ్వగలరు. కావున నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలోని అన్ని గ్రామాలలోని ఆయా వీధులలో గణపతిని ప్రతిష్ఠించుకునే సంఘాల వారు కాలనీల వారు ఈ దిగువ తెలియజేసిన లింక్ ద్వారా సమాచారం http://policeportal.tspolice.gov.in కు అందించాలని అన్నారు.

# నవ లిమిటెడ్ సేవలు మరువలేనివి

### జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం (మన వెలుగు) సెప్టెంబర్ 03 : విద్య వైద్య సేవలలో నవ లిమిటెడ్ ముందు ఉండడం అభినందనీయమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పేర్కొన్నారు. నవ లిమిటెడ్ పాల్వంచ కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి కార్యక్రమాలలో భాగంగా మంగళవా రం ఏర్పాటు చేసిన జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న టీచర్ ట్రైనింగ్ సెంటర్ పాత కొత్తగూడెంనకు ఆధునాతనమైన ఫర్నీచర్ పరికరాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లా విద్యాశాఖ నిర్వహిస్తున్న టీచర్ ట్రైనింగ్ సెంటర్ కు ఆధునాతనమైన ఫర్నీచర్ పరికరాలను నవ లిమిటెడ్ పాల్వంచ వారు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. నవ లిమిటెడ్ నిర్వహిస్తున్న వైద్య విద్య జీవనోపాదుల కార్యక్రమాలను అభినందిస్తూ మారుమూల గిరిజన ప్రాంతాలలో మహిళలకు నిరుద్యోగులకు ఆధునిక మైన రంగాలలో శిక్షణ ఇవ్వాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి వేంకటేశ్వరాచారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యా అభివృద్ధికి నవ లిమిటెడ్ చేస్తున్న కృషిని కొనియాడారు. నవలిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ యూని ట్ హెడ్ (తెలంగాణ ఆపరేషన్స్) లింగం వెం కట శరత్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దంత వైద్య శిబిరాలను అనుభవ పూర్వకమైన అభ్యాసాలను(సామాన్య శాస్త్ర ప్రయో గాలను) రాష్ట్రంలో ప్రఖ్యాతి గాంచిన సంస్థలతో కలిసి పై కార్యక్రమాలను త్వరలో నిర్వహిస్తు న్నామని తెలిపారు. అలాగే పాల్వంచ మండల పరిధిలోని 12పాఠశాలలకు 100 టీచర్స్ టేబుల్స్ తోపాటు ధృవీకరణ పత్రలను అంద జేసారు. ఈ కార్యక్రమానికి నవ లిమిటెడ్ జనరల్ మేనేజర్ ఎమ్. రత్నకిషోర్, చీఫ్ లైజన్ ఆఫీసర్ వి.ఖాదరేంద్రబాబు, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఎ.నాగ రాజశేఖర్, ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనర్ ఎస్, మాధవరావు, జిల్లా సైన్స్ అధికారి చలపతిరావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నవ ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఇన్చార్జ్ సి.హెచ్ శ్రీనివాసరావు, నవ లిమిటెడ్ సంచార ప్రయోగశాల అధ్యాపకులు ఎస్.శ్రీని వాసరావు, రాజేశ్వరరావు, వెంకన్న, శ్రీకాంత్, రాజేష్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు

**- వరద బాధితుల 130 కోట్ల విరాళం**
**- సహాయనిధిలో జమచేసిన పత్రాలు ముఖ్యమంత్రికి అందజేత**



మహబూబాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 03 :
భారీ వర్షాలు, వరదల కారణంగా సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వానికి అండగా నిలుస్తూ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులంతా ఉదారత చాటుకున్నారు. వరద బాధితుల కోసం ఉద్యోగులంతా కలిసి తమ ఒకరోజు మూల వేతనం 130 కోట్లను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ నాయకులు మంగళవారం మహబూబాబా ద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఈ మేరకు సతకాల తో కూడిన అంగీకార పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగులందరినీ అభినందిం చారు.వరద బాధితుల కోసం తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు ఒకరోజు మూలవేతనాన్ని అందించడం వారి మానవత్వానికి ఒక ప్రతీక. మనస్ఫూర్తిగా వారిని అభినందిస్తున్నాను. త్వర లోనే మీ ఉద్యోగ జేఏసీలతో సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశమవుతానని సీఎం తెలిపారు. తెలంగాణ ప్రజలు విపత్తులో ఉన్న సమయంలో ఉద్యోగులంతా కలిసి సీఎం సహాయ నిధికి 130 కోట్లు విరాళం ఇవ్వడం గొప్ప విషయ మని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఉద్యోగులు అందరికీ మంత్రి ధన్యవాదాలు తెలిపారు.ు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి

**- 32 వేల నగదు, ఒక స్కూటీ, ఒక మొబైల్ స్వాధీనం**
**- 11మంది పై కేసు నమోదు**



గద్వాల్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 03 :
అనంతపూర్ గ్రామ దగ్గరలో పూడూరు శివారులో కొందరు పేకాట స్థావరం నిర్వహిస్తున్నట్లు గద్వాల్ రూరల్ పోలీసులకు నమ్మదగిన సమచారం మేరకు జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఆదేశాల మేరకు రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తన సిబ్బందితో కలిసి మంగళవారం పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ఒకరిని అరెస్ట్ చెయ్యగా మరి కొంతమంది పారిపోవడం జరిగిందని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. వారి వద్ద నుండి 32 వేల నగదు, ఒక స్కూటీ, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని 11మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. పేకాట ఆడుతున్న వినోద్ , మెల్ల చేర్వు,చరణ్ మెల్ల చేరవు, తిమ్మప్ప, కూర్వపల్లి, గోవర్ధన్, కొండపల్లి, నరసింహ, దౌదర్ పల్లి, జానీ (చంద్రన్న), మెల్ల చెర్వు, ప్రభాకర్,మెల్ల చేర్వు, తిమ్మన్న, పరుష , కుర్వపల్లి, సుధాకర్ , మార్ల బీడు, ఆంజనేయులు ,కుర్వపల్లె పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- పత్తి, వరి, మొక్కజొన్న, మిరప నష్టం జరిగిన పంటలకు ఎకరాకు 30 వేల నష్టపరిహారం చెల్లించాలి**
**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**



మంచిర్యాల ( మన వెలుగు ) సెప్టెంబర్ 03 :రాష్ట్రంలో కురు స్తున్న భారీ వర్షాలకు వరి, పత్తి, మొక్కజొన్న, మిర్చి, వంటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి, తక్షణమే ప్రభుత్వం నష్టపోయిన రైతులు, కౌలు రైతులను ఆదుకో వాలి ఎకరాకు 30 వేల నష్టపరిహారం ఇవ్వాలి. ఈ తీవ్ర ముప్పు నుండి రైతులు, కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి పంట నష్టం అంచనాలను తయారు నీట మునిగిన వాణిజ్య ఆహార పంటల దిగుబడులు బాగా తగ్గిపోయో పరిస్థితి ఉన్నందున నీట మునిగిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి, పంట నష్టానికి 15 వేల వరకు నష్టపరిహాన్ని వాస్తవ సాగు దారులకే ఇవ్వాలి, క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారు లు పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలి తక్షణమే రైతులకు ప్రభుత్వం నష్టపరిహా రాన్ని చెల్లించాలని కోరారు.

## రిజర్వాయరు డ్యాం నుండి నీరు విడదల ఫలించిన ఇరిగేషన్ అధికారుల కృషి

గద్వాల్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 03 : గత వారం రోజుల నుండి బారి నుండి అతి బారి వర్షాలు కురవడంతో చిన్నోనిపల్లి రిజర్వాయర్ డ్యాంలోకి నీరు



పెరగడంతో చిన్నోనిపల్లి గ్రామంలో నుండి నీటిని బయటకు వెళ్లే విధంగా గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గద్వాల్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ.. ప్రజల పక్షాన ఉంటూ వారి ఆదేశాల మేరకు గత వారం రోజుల నుండి గట్టు మాజీ ఎంపీపీ విజయకుమార్ కాలువ పనులను పరిశీలించడం పనులను త్వరితగతిన చేపట్టాలని సోమవా రం కాలువ దగ్గర బ్లాస్టింగ్ చేయించడం జరిగింది. దీనితో పాటు గట్టు తహసీల్దార్ ఇరిగేషన్ రాయిముద్దీన్ ఏ ఈ ఉపేందర్ కాంటాక్ట్ సునీల్ గారు తీవ్రంగా
శ్రమంచి ఎట్టకేల కు సమాంతర కాలువ ద్వారా మంగళవారం నీళ్లు బయట కువిడదల చేయడం జరిగింది. చిన్నోనిపల్లి గ్రామస్తులు ఏఈ ఉపేంద్ర కాంట్రాక్టర్ సునీల్ కృతజ్ఞతలు తెలిజేశారు. ఈ నీటి విడుదల కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ మాజీ సర్పంచ్ ఉమా దేవేందర్ గ్రామ పెద్దలు శ్రీనివాసులు ఈ జయరాం గౌడ్ బసన్గౌడ్ పరమేశు చరణ్ గౌడ్ వీరశేఖర్ కర్వ బీమేష్, ఈరన్న నాగన్న గురన్న తదితరులు పాల్గొన్నారు

